31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 27 జనవరి 2026 పేజీలు : 8

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 26 :** కరీంనగర్, జనవరి 26 : భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

**-రాజ్యాంగం దేశ పౌరులకు సమాన హక్కులు కల్పిస్తుంది.**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.**







**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 26 :** జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామి నిలుపుతామని, భారత రాజ్యాంగం దేశ పౌరులకు సమాన హక్కులు కల్పిస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు మద్దతు ధరలు, పంట భీమా, సన్నరకం వడ్లకు బోనస్, రైతు సేవా కేంద్రాలు ప్రభావితంగా పని చేస్తున్నా యన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో పంటల విస్తీర్ణం పెరిగిందని, మార్కెట్ యార్డుల్లో ఎంఎ స్పి చెల్లిం పులు పారదర్శకంగా జరిగాయ న్నారు. ఆరోగ్య రంగంలో జిల్లాలోని పిహెచ్సి లు, సిహెచ్సిలు, మాతశిశు కేంద్రాలు,

-2లో

### అంబేద్కర్ ఆలోచన ప్రకారం

## అన్ని వర్గాలకు సంక్షేమం

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 26:** భారత స్వాతంత్ర్య ఉద్యమం లో అనేకమంది అమరుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, దేశ స్వాతంత్ర ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు అందించాలనే ఆలోచనతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం 77 గణతంత్ర దినోత్సవ సందర్భంగా ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గాంధీజీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయిపటేల్ వంటి అనేక మంది మహనీయుల ప్రాణ త్యాగం ఫలితంగా



దేశానికి స్వాతంత్రం వచ్చిందని మంత్రి లక్ష్మణ్ కుమార్

-2లో

### రాజ్యాంగానికి కట్టుబడి

## ప్రతి చట్టం అమలు చేయబడుతుంది

**-జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 26 :** భారత రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి చట్టం అమలు చేయబడుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎందరో అమరుల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారి త్యాగఫలం ద్వారా దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. (స్వేచ్ఛ,





సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలతో భారత రాజ్యాంగం రూపొందించారని, రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి చట్టం అమలు చేయబడుతుందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది రాజ్యాంగ విలువలకు కట్టుబడి చట్టాలను అమలు చేస్తూ, జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్.**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్

-2లో

# జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామి నిలుపుతాం

**మొదటి పేజీ తరువాయి....** అంగన్వాడీ సేవలు సమర్థవంతంగా సాగుతున్నాయన్నారు. పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, డిజిటల్ బోధన, లైబ్రరీలు, ల్యాబ్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, బాలికల విద్య ప్రోత్సహానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామీణాభి వృద్ధిలో పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, సిసి రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, త్రాగునీటి సరఫరా వంటి పౌర సేవలు అమలు అవుతున్నాయన్నారు. పట్టణాభివృద్ధిలో రోడ్లు, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, ట్యాంకుల పునరుద్ధరణ, పారిశుద్ధ్య చర్యలు అమలవుతున్నాయన్నారు. ఉద్యోగులు మరింత బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలన్నారు.

**ప్రధాన ఆకర్షణగా ప్రభుత్వ శాఖ స్టాళు**

వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా, పిల్లల దివ్యాంగుల వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, ఎస్సీ, ఎస్టీ, బి. సి మైనార్టీ సంక్షేమ శాఖ, జగిత్యాల జిల్లా పోలీస్ మరియు వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. సంక్షేమ, ఆరోగ్యం, పింఛన్లు, వ్యవసాయం, విద్య, పౌరసరఫరాల పథకాల అమలు వివరాలు, గణాంకాలు, ఫోటో డాక్యుమెంట్స్ ప్రదర్శించిన జిల్లా కలెక్టర్ స్టాళ్లను సందర్శించి శాఖల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్టాళ్లను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు బిఎస్. లత, రాజగౌడ్, ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ ఏవో షాదాబ్ హకీమ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...**సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, కరీంనగర్ క్లబ్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

**కలెక్టరేట్లో..**

కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచన ప్రకారం
# అన్ని వర్గాలకు సంక్షేమం

**మొదటి పేజీ తరువాయి....** అన్నారు. దేశంలో రానున్న రోజుల్లో ప్రజలు సామరస్యంగా ఐక్యతతో ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమ కోసం వివిధ సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నామని అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముందుకు సాగుతున్నారని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ అధికారులు సహకరించి అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక...

ధర్మపురి పట్టణంలోని 12వ వాడికి చెందిన చుక్క భీం రాజ్ సంధ్య దంపతులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే చుక్క భీమ్ రాజ్ సంధ్య దంపతులు కాంగ్రెస్ లో చేరికపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. చుక్క భీం రాజ్ సంధ్య గత మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు నుండి పోటీ చేసి ఏడు ఓట్ల తేడాతో పరాజితులయ్యారు. చేరిక తో 12 అభ్యర్థి వీరేనని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీపిరి పెట్టి రాజేష్ నాయకులు అప్పం తిరుపతి కాశెట్టి రాజేష్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగానికి కట్టుబడి
# ప్రతి చట్టం అమలు...

**మొదటి పేజీ తరువాయి....**

శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్, మొదలగు వాటి పై సవివరంగా తెలిపేందుకు ఏర్పాటు చేసిన స్టాళ్ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణ, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, కిరణ్ కుమార్, సుధాకర్, శ్రీధర్, కరుణాకర్, ఆర్ఎస్ఐలు, హెడ్ క్వార్టర్ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యం

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ (పెద్దపల్లి,) జనవరి 26 :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, తో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్హులైన నిరు పేద కుటుంబాలకు రేషన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 24 వేల 603 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 86,734 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పొందుతున్నారని, ఖరీఫ్ 2024-25 సీజన్ కు సిఎంఆర్ రైస్ డెలివరి 100 శాతం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.

## రాయికల్ ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 26 :** రాయికల్ మండలం టియు డబ్ల్యూ జే(ఐజేయు)నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుర్రాల వేణు,ప్రధాన కార్యదర్శిగా నాగమల్ల శ్రీకర్,కోశాధికారిగా మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు వాసవి రవి,సహాయ కార్యదర్శిగా గంగాధరి సురేష్, కార్యవర్గ సభ్యులుగా వాసం లింబాద్రి,అనుపురం లింబాద్రిగౌడ్,తీగుల్ల గోపి, ఎద్దండి జితేందర్,ఓరుగంటి భీమరాజు,అందే రంజిత్ కుమార్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ-ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,ఉపాధ్యక్షుడు గడ్డల హరికృష్ణ,కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్,కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి,పాత్రికేయులు సింగిడి శంకర్,ఎనుగంటి రవి,పటేల్ నరేందర్,బొంగోని శ్రీనివాస్,సింగని శ్యాంసుందర్ , ఉరుమడ్ల సంజీవ్, మామిడిపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూష్ పంపిణి



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జనవరి 26 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కిషన్ రావు పేట ఉన్నత ప్రాథమిక పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థుల కు రిపబ్లిక్ డే పురస్కరించుకొని స్థానిక గ్రామస్తురాలు కాంచెట్టి మనీషఆధ్వర్యంలో నరసింహ సేవావాహిని భద్రాచలం డాక్టర్ కృష్ణ చైతన్య 20వేల విలువగ ల షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనీషా మాట్లాడు తూ మానవసేవయే మాధవ సేవ అని మన గ్రామంలోని పెద్దలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు కృషిచేయాలన్నారు. గణతం త్ర దినోత్సవం సందర్భంగా ఎచ్ ఎం నర్మల గంగన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి సునీత వెంకటేష్,గ్రామస్థులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ మండలంలో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు




**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జనవరి 26 :** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం ఎంపీపీ,ఎమ్మార్వో,పోలీస్ స్టేషన్తో పాటు వివిధ కార్యాలయాలు,పాఠశాలలు, రాజాకీయ పార్టీలు, గ్రామాల పంచాయతీ కార్యాల యాల్లో సంబంధితఅధికారులు జాతీయ పతాక ఆవిష్కరణ గావించి జాతీయ గీతాలాపన వందన సమర్పణ అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వివిధప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు వేసిన భారతమాత,జాతీయోధ్యమ నాయకుల వేషాదారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో మండల,గ్రామ,అధికారులు, సర్పంచులు,తదితర ప్రజా ప్రతినిధులు,ప్రజలు,యువత పాల్గొన్నారు.

# వాడవాడలా రెప రెపలాడిన మువ్వనెల జెండా

**-ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**
**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకీర్ కొండాపూర్ ,వేములకుర్తి, ఛర్లీ పూర్ మూలరాంపూర్ ,ఎర్దండి,కోమటి కొండాపూర్, కేశాపూర్, కోజన్ కొత్తూరు, ఇబ్రహీంపట్నం,డబ్బా ,అమ్మకపేట్,వర్షకొండ,ఎర్రాపూర్ గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్ కార్యా లయంలో తాహసిల్దార్ వరప్రసాద్, వ్యవసాయ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిఅకురాజ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం లో మండలపంచాయతీ అదికారి సిహెచ్ గణేష్, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజేందర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ నవీన్ కుమార్, విద్యుత్ ఉప కేంద్రంలో ఏఈ సతీష్,గ్రామ పంచాయతీ కార్యలయలలో సర్పంచ్ లు,సహకారసంఘలలో సిఇఓలు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలలో కళాశాల కరస్పాండెంట్లు, ప్రధానో పాధ్యాయులు,గ్రామాలలోని కుల సంఘాలు,యువజన సంఘాల ఆధ్వర్యంలో పలుకూడాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించి జెండా కు వందనం చేశారు. అనంతరం పలు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యర్థులు ర్యాలిలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యర్థులు, యువకులు,నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవల విద్యుత్ ఉద్యోగులకు సియండి అభినందన పురస్కారాలు

**-విద్యుత్ శాఖ ఉన్నత అధికారులకు ప్రశంసలు**




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (26) :** తెలంగాణ రాష్ట్రం లో గడిచిన 2025 సంవత్సరంలో విద్యుత్ శాఖలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు అభినందన పురస్కారం విద్యుత్ శాఖ కార్పొరేట్ కార్యాలయం లో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, డైరెక్టర్స్ జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రలు అందజేశారు. జగిత్యాల జిల్లా 2 వ స్థానం, మెట్ పల్లి డివిజన్ 4 వ స్థానం,కోరుట్ల రూరల్ సబ్ డివిజన్ ప్రథమ స్థానం,కథలాపూర్ సెక్షన్ 2వ స్థానం,కోరుట్ల పట్టణం3వ స్థానం, మన్నెగూడెం సెక్షన్ 10వ స్థానం సాధించాయని తెలిపారు,మెట్పల్లి డి ఈ మధుసూదన్,కోరుట్ల రూరల్ ఏ డి ఈ రఘుపతి,కథలాపూర్ ఏఈ దివాకర్ ,కోరుట్ల పట్టణ ఏఈశ్యామ్,మన్నె గూడెం ఏఈ అశోక్‌లను ప్రశంస పత్రలను అందచేసి అభినందించారు. రాబోయే రోజులలో ఇంకా ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రజలకు,వినియోగ దారులకు అత్యుత్తమ సేవలు అందించాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 26 :** కోరుట్ల పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోరుట్ల ప్రెస్ క్లబ్, ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్, ఐజేయూ ప్రెస్ క్లబ్, మన ప్రెస్ క్లబ్ యూనియన్ల అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగురవేశారు. అదేవిధంగా పట్టణంలోని పలు వార్డులు విద్యాసంస్థల్లో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలు అమూల్యమైనవని తెలిపారు. భారత రాజ్యాంగం చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించి భారత రాజ్యాంగ రచనలో ప్రధానంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నం అనిల్, శీలం వేణుగోపాల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, రంగారావు, లక్ష్మీరాజం, రాధారపు నరసయ్య, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జులు విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ కాలనీలో ఉచిత రక్త పరీక్షల శిబిరం విజయవంతం

**-ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎన్నం రాజశేఖర్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జనవరి 26 :** కోరుట్ల పట్టణంలోని 3వ వార్డులో గల మాదాపూర్ కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నం రాజశేఖర్ సౌజన్యంతో అక్వాట్స్ పాత్ లాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కాలనీకి చెందిన దాదాపు 200 మందికి పైగా ప్రజలకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించగా శిబిరం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో కాలనీ యువత, పెద్దలు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎన్నం రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఎన్నం లావణ్య రాజశేఖర్ లావణ్య మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు ముందుకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నం ఎర్రయ్య, వాజిద్, శ్రీనివాస్, షకీర్, హబీబ్, శేఖర్, మణి, సతీష్, మహేష్, సుమన్, గణేష్, రాకేష్, లయ, శిరీష, హారిక తదితరులతో పాటు ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ లైన్‌మెన్‌గా కొలిపాక రాజు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (26) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న కొలిపాక రాజు పనితీరును గుర్తించి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి సుదర్శనం,జిల్లా సిబ్బంది చేతుల మిదుగా ఉత్తమ పురస్కార ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఉత్తమ అధికారిగా సేవలందించి ప్రశంస పత్రాలు అందుకోవడం పట్ల,విద్యుత్ సిబ్బంది,వేములకుర్తి, బర్దిపూర్, ములరాంపూర్ గ్రామల రైతులు, నాయకులు, రాజు ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జనవరి 26 :** కోరుట్ల తహసిల్దార్ కార్యాలయం లో 77వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణ చైతన్య జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల మండలంలోని ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు, హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువకులకు, బాలికలకు విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఫారూక్,ఆర్ఐ రాజేందర్ రావు, శ్రీనివాస్ యాదవ్,వినోద్‌తో పాటు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 26 :** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. సురేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్ఐ ఎం. చిరంజీవి పోలీస్ సిబ్బంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం గొప్పదనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, అందులో పొందుపరిచిన హక్కులు, విధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలీస్ సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా అంకితభావంతో నిర్వర్తిస్తూ బాధితులకు తక్షణ న్యాయం అందేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజలకు న్యాయం చేయడంలో ముందుండి పనిచేస్తూ కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# డబ్బా ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 26 :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గం మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని డబ్బా ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఘనంగా గణతంత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ప్రభాత బేరితో కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి అనంతరం గ్రామం లో వాడవాడలుగా నినాదాలతో ర్యాలీ నిర్వహించి గ్రామ పంచాయతీ వద్దతో పాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు అనంతరం పాఠశాల ఆవరణలో పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భారత రాజ్యాంగ



ప్రాధాన్యత జనవరి 26 ప్రత్యేకత గురించి విద్యార్థులకు వివరించారు విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రేక్షకు లను ఆకట్టుకున్నారు అలాగే వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు క్రికెట్ పోటీల బహుమతులను డబ్బా గ్రామ సర్పంచ్ పుప్పాల లక్ష్మి మహేష్, ఉపసర్పంచ్ రాపెల్లి మహేష్ అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ ఉపసర్పంచ్‌తో పాటు నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డబ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తనుగుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లింగంపల్లి లక్ష్మి,గ్రామ కార్యదర్శి రాంపెల్లి రవళి వి.డి.సి అధ్యక్షులు జానా శంకర్ తెలు నరేష్ మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య గ్రామ పెద్దలు నూతన వార్డు సభ్యులు సత్యం గౌడ్ బైండ్ల విశాల్ కోటి అరుణ్ డా. శ్రీధర్ పాత్రికేయులు నేరెళ్ల సుభాష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ యేసురత్నం ఉపాధ్యాయులు మండలోజు అశోక్ అల్లకట్టు సత్యనారాయణ చిలుముల రాజేష్ ఆడెపు నరేష్ అల్లాడి హరివెంకట ప్రసాద్ బొల్లు శంకర్ అంగన్‌వాడీ టీచర్లు గంగామణి జ్యోతి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 26 :** ధర్మపురి పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ ప్రైవేటు, పార్టీ కార్యాలయాల్లో కుల సంఘాలలో ఆయా సంఘాల అధ్యక్షులు అధికారులు నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల



లావణ్య లక్ష్మణ్,తహసిల్దార్ కార్యాల యంలో తహసిల్దార్ ఎరుకొండ శ్రీనివాస్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పత్తి రవీందర్,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాసరావు,ధర్మపురి పోలీసు సర్కిల్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏలపాటి రామ్ నర్సింహారెడ్డి,ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జమిల్,ఫారెస్ట్ కార్యాలయంలో ఏస్ఆర్ శ్రీనాథ్,మున్నూరు కాపు సంఘం భవనంలో అధ్యక్షుడు చీపిరి శెట్టి రాజేష్,పద్మశాలి సేవా సంఘంలో అధ్యక్షుడు కొంక సుధీర్ కుమార్ ఆర్ఎంపి,పిఎంపి సంఘ భవనంలో అధ్యక్షుడు వేముల నరేష్ జెండా ఎగరవేసి వందనం చేశారు. ఉదయం ధర్మపురి పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థులు పట్టణ పురవీధుల గుండా ప్రభాతభేరి నిర్వహించారు. అనంతరం నుండి చౌక్ వద్ద పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు పలువురిని అలరించాయి.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 26 :** మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామ మాల సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మ్యాకల శివ, ఉపాధ్యక్షులు సెర్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి సంటి శ్రీనివాస్,



క్యాషియర్ కూన రాజులు భారత రాజ్యంగా నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు మ్యాకల శివ మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటేనే బాధ్యతలను మరవకూడదని పేర్కొన్నారు. గ్రామంలోని యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి, ప్రజాప్రతినిధులతో పాటు సంఘ సభ్యులు ముద్దం లక్ష్మి నారాయణ, సంటి కిషన్, మ్యాకల ప్రకాష్, పర్వతల సంతోష్, పొట్ట సాగర్, బాల్క నరేష్, తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

# మువ్వనెలా రెపరెపలు...ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 26 :** జగిత్యాల జిల్లాలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టరెట్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో కలెక్టర్ సత్యప్రసాద్ జాతీయ జెండా ఎగురావేశారు. పోలీస్ హెడ్ క్వార్టర్లో ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండా ఎగురవేయగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అంబేద్కర్ చౌరస్తా లో జెండాను ఎగురావేయగా, ఇందిరా భవన్ లో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య,పాత బస్టాండ్ చౌరస్థలో బీజేపీ నాయకులు సిపెల్లి రవీందర్, ఏసి ఎస్ రాజు,అరవ లక్ష్మిలు,జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డాక్టర్. సుజాత,ఆర్డివో కార్యాలయంలో ఆర్టివో మధుసూదన్,డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ రఘుచందర్, పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ కరుణాకర్,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మల్లేశం,జెండా వందనం పండుగ సందర్భంగా జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణి చేశారు. టియుడబ్ల్యుజె జిల్లాశాఖ కార్యాలయంలో



అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు,పట్టణ ప్రెస్ క్లబ్లో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరిం చారు.పట్టణ ఎంఐఎం పార్టీ కార్యాల యంలో పట్టణ ఎంఐఎం అధ్యక్షుడు సుమేరోద్దీన్ ఆజాద్,బిజెపి కార్యాలయం లో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.రామకృష్ణ డిగ్రీ,పిజి కళా శాల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా 550 మీటర్ల జాతీయ జెండాను విద్యార్థులు ఊరేగించారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 26 :** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో కూడా జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. దేశ రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ లైన్ ఇన్స్పెక్టర్‌గా నరేందర్

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 26 :** ధర్మపురి పట్టణంలో లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న విజనరేందర్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు దక్కింది. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నార్త్ అండ్ పవర్ డిస్ట్రిబ్యూషన్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నరేందర్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ధర్మపురి మండలంలోని పలువురు నాయకులు, అధికారులు అభినందించారు.




## చర్లపల్లిలో ఆరోగ్య శిబిరం




**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 26 :** జగిత్యాల రూరల్ మండలంలోని చర్లపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ మేడిపల్లి వనిత ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.మర్రి మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. అనంతరం పారక్విట్ గడ్డి మందు పాయిజనింగ్ పై అవగాహన కల్పించి, పారక్విట్ గడ్డి మందు నిషేధించడానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుమాల సుమన్, వార్డు సభ్యులు విజయ్, విజయ, స్వరూప, తిరుపతి, మౌనిక, ఏఈవో వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగఫలమే గణతంత్ర వేడుకలు

**చురకలు విలేకరి రాయికల్,జనవరి 26 :** అమరవీరుల త్యాగఫలమే గణతంత్ర దినోత్సవ వేడుకలు అని ఎంపీడీవో చిరంజీవి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని రాయికల్ తాహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడు తూ ఎందరో త్యాగదనుల ఫలమే నేడు స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామని, వారిని స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ,అధికారులు,ప్రజా ప్రతినిధులు,యువకులు పాల్గొన్నారు.



# ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు పారితోషికం

**చురకలు విలేఖరి వీణవంక జనవరి 26 :** వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ హైస్కూల్ లో పదవ తరగతి 2024-25 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు మొదటి ర్యాంకు సాధించిన జోగు శ్రీనిత్యకి 15000 రూ..ద్వితీయ ర్యాంకు సాధించిన దరిపెల్లి శ్రీశాంత్ కి 7500 రూ.. గ్రామానికి చెందిన చింతల కిరణ్ రెడ్డి -విష్ణుప్రియ (సింగాపూర్) పై చదువుల నిమిత్తం పారితోషికం పంపించిగా సోమవారం వారి తల్లిదండ్రులు చింతల నిర్మల శ్యామ్ సుందర్ రెడ్డి విద్యార్థులకు



ఎంఈఓ శోభారాణితో కలిసి అందజేశారు.పారితోషికం ప్రతి సంవత్సరం ఇద్దరు విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమౌళి, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**జిపి సిబ్బందికి దుస్తులు పంపిణీ..**

వీణవంక మండల హిమ్మత్‌నగర్ లో గణతంత్ర దినోత్సవము సందర్భంగా జి.పి 2వవార్డు సభ్యురాలు నవ్య-భాస్కర్ రెడ్డిలు వారి స్వంత ఖర్చుతో గ్రామ పంచాయతీ పారిశుధ్యం సిబ్బంది శాలువాలతో సన్మానం చేసి దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుద్ధ కార్మికుల సేవలు ఎంతో ముఖ్యమని కొనియాడారు.సర్పంచ్ శ్రీకాంత్, ఉప సర్పంచ్ శ్రీనివాస్,హెచ్ఎం గోనె సత్యం ,టీచర్స్, వేణు,రవళి,రజితలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు నిదర్శనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**-మాజి సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు**

**-జెండా ఆవిష్కరణ నుండి ,క్రికెట్ టోర్నమెంట్ వరకు రామగిరి లావణ్య ఆధ్వర్యంలో జాతీయ ఉత్సవం**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (ముస్త్యాల) జనవరి 26 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి రామగిరి లావణ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని జాతీయ జెండా వద్ద జెండా ఆవిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా రామగిరి లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో రామగిరి నంబమ్మ కన్నం బొందయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ పోటీల్లో సుందిల్ల టీం విజేతగా నిలిచి మొదటి బహుమతి రూ.10,000, గడ్డంపల్లి టీం రన్నర్స్‌గా నిలిచి రెండో బహుమతి రూ.5,000 పొందింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుందిల్ల కృష్ణ, వార్డ్ మెంబర్లు నీలం శ్రీనివాస్, డేగ సందీప్, గోసిక విజయ్,హెచ్.ఎం.రాజేందర్, ఉపాధ్యాయులు జయ మల్లేశ్వరి, ఎంఆర్పీఎస్ నాయకులు అవునూరి లింగమూర్తి,బీసీ నాయకులు సుంకరి పోతారాజు,యూత్ నాయకులు కన్నం సంజీవ్,ఆత్మకూరి సదానందం,సుందిల్ల రాకేష్,ఎల్కటూరి అరవింద్,ఓదెలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశం గణతంత్రంగా అవతరించిందని, డా. బి.ఆర్.అంబేద్కర్ మేధస్సు వల్ల సమానత్వం,న్యాయం,హక్కులతో కూడిన రాజ్యాంగం దేశానికి లభించిందని పేర్కొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు శోభనిచ్చారు.



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, జనవరి 26 :** కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ప్రవేశపెట్టి అమలు చేసిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం చట్టం పునర్ధరించాలని,వీబీజీ రామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు ఎల్లారిపేట మండలం గుండారం రాచర్ల గొల్లపల్లి గ్రామాలలో ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశాలు నిర్వహించారు. రాచర్ల గొల్లపల్లి మార్కండేయ టెంపుల్ ఎదుట ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు,ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశానికి చెందిన బడుగు బలహీన వర్గాల ప్రజలు నిరుద్యోగులు నిరుపేదలు ఇతరదేశాలకు వలసలు పోకుండా నిరోదించడానికి స్థానికంగా ఉండి 100రోజుల పని కల్పించేందుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో ఏక్కడబడితే అక్కడ ఆడుతూ పాడుతూ రెండు మూడు గంటలు పని చేసుకొనేవారమని వారానికోసారి డబ్బులు వచ్చేవని బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించి ప్రస్తుతం పేరు మార్చడమే కాకుండా ఈ పథకాన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నం చేస్తుందని పని విధానాలను మార్చి బడుగు బలహీన వర్గాల ప్రజలకు పేదప్రజలకు నిరుద్యోగులకు పని లభించకుండ చేసిందన్నారు. కాంట్రాక్టర్లకు లాభం చేసేందుకే వీబీ జీరామ్‌జీ చట్టాన్ని తెచ్చిపెట్టిందని తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గురించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దొమ్మాటి నరసయ్య బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం,జిల్లా మైనార్టీ అధ్యక్షులు సాహెబ్ ,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డిలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్,కామిరెడ్డి శెట్టి తిరుపతి, బండారి బాల్రెడ్డి, నంది కిషన్, గుర్రపు రాములు, సర్పంచులు సిర్రం నాగరాజు యాదవ్,బాపురెడ్డి,ఉప సర్పంచ్ రవీందర్ గుప్తా,మాదాస్ బాబు నాయకులు గోగూరి శ్రీనివాస్ రెడ్డి, పందిళ్ళ నారా గౌడు, బుగ్గ కృష్ణమూర్తి గుర్రాల రాజిరెడ్డి, పందిర్ల సుదాకర్ గౌడ్, గంట బుచ్చాగౌడ్,వంగ శ్రీకాంత్ రెడ్డి,సాయి ప్రేమ్,షకీల్,భూంరెడ్డి,లక్ష్మణ్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎల్లాగౌడ్,బాల్ చందర్ యాదవ్ పాల్గొన్నారు. సమావేశానికి వచ్చిన ఉపాధి హామీ కూలీలతో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గురించి అడిగి తెలుసుకున్నారు.మొట్టమొదటి సారిగా జిల్లా అధ్యక్షుని రాక ఘన స్వాగతం పలికిన నాయకులుకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా సంగీతం శ్రీనివాస్ నియామకం అయిన తర్వాత మొట్టమొదటిసారిగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి ఆదివారం రాగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేరా బేగం , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌస్ బాయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, బండారి బాల్రెడ్డి , నంది కిషన్ శాలువాలు కప్పి ఘనస్వాగతం పలికారు.

## ఉత్తమ ఏడిఈగా వెంకటేశ్వర్లు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 26 :** రామగుండం పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని లో ఎంపీడీసీఎల్ ఏడిగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ఉత్తమ ఎడిఈ ఎంపిక చేసి ప్రశంస పత్రాన్ని సీఎండీ అందజేశారు.హన్మకొండ నక్కల గుట్టలోని తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పలువురు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసారు. వివిధ అంశాలలో ప్రగతి కనబరచి,వినియోగదారులకు అత్యుత్తమ సేవలందించినందుకుగాను గోదావరిఖని ఏడీఈ వెంకటేశ్వర్లుకు సంస్థ సీ, ఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు.కాగా వెంకన్నగా సుపరిచితులైన ఏడీఈ వెంకటేశ్వర్లు ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల సంస్థ ఉద్యోగులు,ఆయన శ్రేయోభిలాషులు మేజిక్ రాజా హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 26 :** విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. సోమవారం జూలపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను అందజేసి తనవంతుగా 6000 రూపాయల నగదును పాఠశాల అభివృద్ధికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామమైన పాఠశాలకు మరిన్ని సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. విద్యార్థులు బుద్ధిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాబోధన జరుగుతోందని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమార్, ఉప సర్పంచ్ రాజ మహేందర్, వార్డు మెంబర్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ వేదిక ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులుగా అశోక్ నియామకం



**చురకలు ప్రతినిధి, హనుమకొండ జనవరి 26 :** ములుగు జిల్లా ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "శ్రమశక్తి" అవార్డు గ్రహీత, మాజీ ఎంపీటీసీ శానబోయిన అశోక్ ముదిరాజ్‌ను సామాజిక న్యాయ వేదిక ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినట్లు సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ ప్రకటించారు.గతంలో అశోక్ ముదిరాజ్ సోషల్ వర్కర్‌గా,కార్మిక సంఘాల నాయకునిగా,రాష్ట్ర స్థాయిలో పనిచేసిన ఉద్యమ నాయకులు రాష్ట్రంలో మంచి పరిచయాలు పేరు ప్రఖ్యాతులు గల నాయకుడు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు, ముదిరాజ్ లు రాష్ట్రంలో బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన కులం,రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ లను రాజకీయంగా,ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయాలని కృత నిశ్చయంతో ఉన్నందున..ముదిరాజ్ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్య క్షులుగా శానబోయిన అశోక్ ముదిరాజ్‌ను నియమిస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ల రాజన్న పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 26 :** ఎల్లారెడ్డి పేట మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరుపు కున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుజాత,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్తయ్య, స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచు ఎలగందుల నరసింహులు, చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట రజక సంఘం అధ్యక్షులు కంచర్ల నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, లయన్స్ క్లబ్బులో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొలకాని శంకర్,మాజీ జెడ్పిటిసి కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీసం రాజం ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు మనోహార చార్యులు,ఐఓసి గ్యాస్ ఆఫీస్ ఎదుట గ్యాస్ డీలర్ రాజయ్య,అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ నగర్ అధ్యక్షులు కర్రోళ్ళ ఎల్లయ్య,విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పాఠశాలలో కరస్పాండెంట్ ఎండి లతీఫ్,శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి,మున్నూరుకాపు పట్టణ సంఘంలో అధ్యక్షులు వడ్నాల నారాయణ మండల సంఘంలో సంఘం మండల అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాస్లు,గౌడ సంఘం మండల కార్యాలయం ఎదుట గౌడ సంఘం మండల అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్, రైతు చర్చా మండలి ఎదుటరెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుండాడి వెంకట్ రెడ్డి,రెడ్డి సంఘం ఎదుట అధ్యక్షులు దొంతి రాజేందర్ రెడ్డి, యాదవ సంఘం ఎదుట ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి మండలాల గొల్ల కురుమ యాదవ సంఘం అధ్యక్షులు మేండే శ్రీనివాస్యాదవ్ జాతీయ జెండాలను ఎగుర వేశారు,ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బందారపు బాల్రెడ్డి,ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి,వార్డు సభ్యులు పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బండారి బాల్రెడ్డి,నంది కిషన్,వడ్నాల ఆంజనేయులు సిరిపురం మహేందర్,గుర్రం రాములు,మెండే శ్రీనివాస్ యాదవ్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబాజవ్వాజి కొమురయ్య,లింగం , వోడ్నాల లక్ష్మణ్, దేవయ్య,భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికీ స్వీట్లు పంపిణీ చేశారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ప్రభుత్వ పథకాలు, సంక్షేమ వివరాలతో కూడిన శకటాలు, స్టాళ్లు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 26 :** గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా క్యాంప్ కార్యాలయం,జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ భక్తి గీతాలపై విద్యార్థుల నృత్యాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**స్టాళ్లు.. శకటాలు..**

పోలీస్ శాఖ,చేనేత జౌళిశాఖ, జిల్లా సంక్షేమ శాఖ,అగ్నిమాపక శాఖ, ఎస్డీఆర్ఎఫ్,వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో తమ తమ శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ళను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కలిసి పరిశీలించారు. వాటి వివరాలను ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు.నేటిగణ తంత్ర దినోత్సవం సందర్భంగా ఈ జిల్లాలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మీ ముందు వివరిస్తున్నాను.

**రైతు భరోసా, రుణ మాఫీ**

రైతు భరోసా పథకం కింద 149 కోట్ల 27 లక్షల రూపాయలు లక్ష 26 వేల 278 మంది రైతులకు ఇవ్వడం జరిగినది. రైతు రుణ మాఫీ పథకం ద్వారా 46వేల492రైతులకు..370 కోట్ల 75లక్షల లాభం చేకూరింది.

**మహాలక్ష్మి పథకం**

మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 59 లక్షల జీరో టికెట్లపై మహిళలు ఉచిత ప్రయాణం చేశారు. ఆహార భద్రతా కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు రూ.500/- లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయబడు చున్నది.జిల్లాలో 93వేల104 కుటుంబాలు లబ్ది పొందుచున్నారు.

**ఇందిరా మహిళా శక్తి**

ఇందిరా మహిళాశక్తి కింద వేములవాడ,సిరిసిల్ల మున్సిపాలిటీలలో మెప్మా ద్వారా 2కోట్ల 10లక్షలతో 102 ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగినది.తొమ్మిది మండల సమాఖ్యల ద్వారా బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం జరిగినది.2వేల837 స్వయం సహాయక బృందాలకు 382 కోట్ల 97 లక్షలతో బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించడం జరిగినది.అర్హత గల మైనారిటీ మహిళలకు మొదటి విడతగా 495 కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగినది.

**గృహ జ్యోతి**

ఈ పథకం కింద మార్చి 2024 నుంచి డిసెంబర్ 2025 వరకు 21 లక్షల 65 వేల 626 జీరో బిల్లులు జారీ చేసి, 84 కోట్ల 32 లక్షల రూపాయలను చెల్లించడం జరిగింది.

**ఇందిరమ్మ ఇండ్ల పథకం**

స్వంత ఇంటి కలను నిజం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నది. 7 వేల 408 ఇండ్లు మంజూరు చేయడం జరిగినది. ఒక్క ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది.ఇప్పటి వరకు 185ఇండ్ల నిర్మాణము పూర్తైనది.

**వీటీఏడీఏ ద్వారా రాజరాజేశ్వర దేవస్థానం అభివృద్ధి**

దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజరాజేశ్వరస్వామి దేవస్థానం పలు అభివృద్ధి పనులతో ముందుకు సాగుతున్నది. ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి, బద్ది పోచమ్మ గుడి అభివృద్ధి, రోడ్ల విస్తరణ, నిత్య అన్నదాన సత్రం నిర్మాణం,గుడి చెరువు అభివృద్ధి, బోటింగ్తో పాటు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వారిసహకారంతో నాంపల్లి గుట్ట పైన యుద్ధ విమానం ఏర్పాటు మొదలగు అభివృద్ధి పనులు చేస్తున్నాము. ఇప్పటి వరకు 291 కోట్ల రూపాయలు మంజూరు కాగా,ఇంకా వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.980కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగినది.

**ప్రజారోగ్యానికి భరోసా**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. రెండు నూతన పీహెచ్ సీ భవనాలు ప్రారంభమైనవి. నాలుగు పీహెచ్ సీలు, 17 సబ్ సెంటర్ భవనాలు ప్రగతిలో ఉన్నవి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ ఏడాది 51% ప్రసవాలు జరిగినవి. గర్భవతులు,బాలింతలకు రవాణా, పౌష్టిక ఆహారం,అత్యవసర మందులు, రక్త పరీక్షలు,ఆపరేషన్స్,నవజాత శిశువు సంరక్షణ ఉచితముగా కల్పిస్తున్నాము. జిల్లాలోని ప్రజలందరికీ 24/7 అత్యవసర వైద్య సేవల కొరకు 12 వాహనాలు అందుబాటులోకి తేవడం జరిగినది. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా 90 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతున్నది.

**నేతన్నలకు చేయూత**

సిరిసిల్లలోని నేతన్నలకు నేతన్న పొదుపు, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలు అమలు చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ తో నూలు బ్యాంక్ ఏర్పాటు చేసినది. 6 కోట్ల 22 లక్షల మీటర్ల ఇందిరమ్మ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల నేత పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అందించింది. కార్మికులకు నిరంతరం ఉపాధి అందుతుంది.

**పారిశ్రామిక ప్రగతి**

జిల్లాలోని అపెరల్ పార్క్ నందు గోకులదాస్ ఇమేజెస్, పంక్చువేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలు 9 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభించాము.1వేయి 900మందికి ఉపాది కల్పించడం జరిగినది.309 ఎకరాలలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడమైనది.

## ఉత్తమ మండల విద్యాధికారి అవార్డు అందుకున్న కృష్ణహారి

**-పలువురి అభినందనలు అందుకుంటున్న ఎంఇవో**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 26 :** ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి గాలిపెల్లి కృష్ణహరి జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ చేతులు మీదుగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డు అందుకున్నారు.ప్రతి సంవత్సరం అత్యుత్తమ పనితీరు,అంకితభావం కనబర్చిన అధికారులకు ఇచ్చే అవార్డు లలో విద్యాశాఖ నుండి ఉత్తమ మండల విద్యాధికారి గా ఎల్లారెడ్డిపేట్ మండల విద్యాధికారి గాలిపెల్లి కృష్ణహరి జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి కృష్ణహరిని 1982-83 ఎస్ఎస్సిబ్యాచ్కు చెందిన ఎల్లారెడ్డిపేట ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు,ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి, వైశ్య సంఘం ప్రతినిధి బచ్చు ఆంజనేయులు,లైన్స్ క్లబ్ చైర్మన్ కోలకాని శంకర్,లక్ష్మణ్,మండల ఉపాధ్యాయులు,వివిధ సంఘాల బాధ్యులు,మండల ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించారు.

## బాధిత కుటుంబాలకు కొండూరి పరామర్శ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 26 :** వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు రంగంపేట గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను నాస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్రావు సోమవారం పరామర్శించారు.వీర్నపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అన్నారం జనర్దన్ తండ్రి,రంగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.సోమవారం వారి వారి ఇళ్ళకు వెళ్లి వారి చిత్ర పటాలకు మాజీ నాఫ్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అగయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి వెంట సెస్ డైరెక్టర్ మడుగుల మల్లేశం యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి, హనుమయ్యలు ఉన్నారు.

## కంఫర్ట్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




**చురకలు ప్రతినిధి కమాన్పూర్ జనవరి 26 :** కమన్పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ సౌమ్య మన దేశం గురించి చక్కని సందేశాన్ని ఇచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో ముందుకు సాగుతూ మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్,ఎస్.ఐకొట్టే ప్రసాద్,వార్డ్ మెంబర్ మల్లరపు మానస, గుడిసెల లింగ స్వామి,టి. రాజు, లల్లు, గార్లు పాల్గొన్నారు.పిల్లలు చక్కని నృత్యాలతో అలరించారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లితండ్రులు పిల్లలు కనబరిచిన అద్భుత ప్రతిభ చూసి చాలా సంతోషపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమార్,రవీందర్,పర్వీన్,వహీదా,మౌనిక,సంధ్య,జ్యోత్స్న ,లక్ష్మి, శిరీష,విజయలక్ష్మి,రవళి,స్పందన,షాహానాజ్,చంద్రలేఖ,శరణ్య,మౌనిక పాల్గొన్నారు.

# జబ్బార్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ వ్యాపారవేత్త ఎం ఏ రావుఫ్**





**చురకలు ప్రతినిధి,కోరుట్ల,జనవరి 26 :** జబ్బార్ యూత్ ఆధ్వర్యంలో 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌతమ్ బీడీ అధినేత, బీడీ లీవ్స్ కాంట్రాక్టర్,జబ్బార్ పెట్రోల్ పంప్ అధినేత ఎం.ఏ.రావుఫ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఎం.ఏ.రావుఫ్ మాట్లాడుతు భారత స్వాతంత్ర్య సాధన కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. అన్ని మతాలు, కులాలకు సమాన హక్కులు కల్పిస్తూ ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం ఇచ్చిన గొప్ప గ్రంథం భారత రాజ్యాంగమని అన్నారు. ఈ రాజ్యాంగా న్ని కాపాడుకోవడం ప్రతి భారత పౌరుడి బాధ్యత అని తెలిపారు. మానవత్వ దృక్పథంతో కులమత భేదాలు లేకుండా అవసరంలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించాలని ముఖ్యంగా పేదల పరిస్థితులను అర్థం చేసుకుని వారికి తోచినంత సహాయం చేయాలని పిలుపునిచ్చారు. అలా చేస్తే దేవుని ఆశీస్సులు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జబ్బార్ యూత్ అధ్యక్షుడు ఎం.ఏ.అత్తర్,ఎం.ఏ.తకి, మొహమ్మద్ ఆరిఫొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి**



**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి, 26 :** ఈ రోజు జగిత్యాల టిఎన్జిఒ జిల్లా శాఖ కార్యాలయం లొ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి గారి అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి అన్ని రంగాలలో దిశానిర్దేశం చేసేందుకు డా.బి.ఆర్.అంబేద్కర్ గారి నేత్రుత్వంలో రూపాంతరం చెందిన రాజ్యాంగం అమలులోకి వచ్చి, భారతదేశాన్ని ప్రజాస్వామ్య దేశంగా ప్రకటించుకుని దేశ పౌరులందరికి హక్కులు కల్పించటం తో పాటు భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ, జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు,అధికారులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్, టిఎన్జీఓ జిల్లా నాయకులు ఎండి. మహమూద్, సాహెద్ బాబు, రవిచంద్ర, రాజేందర్, రవికుమార్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, సునీత్ కుమార్, హరి ప్రసాద్, రాజశేఖర్, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, విశ్వనాథ్, రెహమాన్,విక్రమ్, పెన్షనర్ల సంఘం నాయకులు విశ్వనాథం, హన్మంత రెడ్డి, యాకూబ్, ప్రకాశ్, నాల్గవ తరగతి ఉద్యోగులు అరుణ, నారాయణ, సతీష్, శంకరమ్మ, సృజన, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య బదిలీకి కారణాలివేనా?

**-మున్సిపల్ కమిషనర్ బదిలీపై జోరుగా చర్చ**
**-రాజకీయ ఒత్తిళ్లే బదిలీకి కారణమా?**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**



హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య బదిలీపై స్థానికంగా చర్చ జరుగుతోంది. రానున్న మున్సిపల్ ఎన్నికల దృశ్యా ఇటీవల మున్సిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి. బదిలీలన్నీ దీర్ఘకాలికంగా పనిచేస్తున్న కమిషనర్లవే... కానీ హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న సమ్మయ్య బదిలీ మాత్రం ఏడాది పూర్తి కాకుండానే జరిగింది. దీంతోపాటు అయన స్వస్థలం హనుమకొండ జిల్లాలో ఉంది. అయన కరీంనగర్ జిల్లాకు స్థానికేతరుడే అవుతాడు. అయినప్పటికీ బదిలీ అయ్యేందుకు కారణం రాజకీయ ఒత్తిళ్లే అన్న ప్రచారం జరుగుతోంది. ఇక్కడ పనిచేసే అవకాశం ఉన్నప్పటికీ అభివృద్ధికి కృషి చేస్తున్న కమిషనర్ ను తమ కుట్రలతో కొందరు బలి చేశారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

**అద్భుతంగా పనిచేసిన కమిషనర్**

హుజురాబాద్ కమిషనర్ సమ్మయ్య తాను పనిచేసిన ఏడాది కాలంలో ఎన్నో పనులు చేసారు. పాలకవర్గం లేకున్నప్పటికీ పనులను పరుగులు పెట్టించారు. వందశాతం పన్నులు వసూలు చేసి రాష్ట్రంలోనే హుజురాబాద్ ను టాప్ గా నిలిపారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసారు. జెసిబి కోలుగోలు చేసారు. రెండుసార్లు వరదలు వచ్చిన సమయంలో సహాయక చర్యలు చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరుగులు పెట్టించారు. ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పర్యవేక్షించారు. ఆర్థిక సంఘం నిధులతో ప్రధాన రహదారుల్లో డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. ప్రధాన రహదారు ల్లో డివైడర్లపై చెట్లను కట్ చేయించి వాటిపై నిర్వహించారు. పలుచోట్ల డ్రైనేజి నిర్మాణాలు చేపట్టారు. వందరోజుల ప్రణాళిక విజయవంతం చేసారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించే ప్రయత్నం చేసారు. సిబ్బందిని పనిచేసే లా ప్రోత్సహించారు. పారిశుధ్యాన్ని సక్రమంగా నిర్వహించే ప్రయత్నం చేసారు. దసరా,బతుకమ్మ ఉత్సవాలు విజయవంతం చేసారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలాఉంటే కమిషనర్ బదిలీ రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో హాట్ టాపిక్‌గా మారింది. పనిచేసే అధికారులకు బదిలీ బహుమతిగా ఇచ్చారని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 26 :** ఎల్లారెడ్డి పేట మండలం దేవునిగుట్ట తండాలోని ప్రాథమిక పాఠ శాల విద్యార్థులకు సర్పంచ్ దరావత్ సుజాత చేతుల మీదుగా స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వీక్లీ డ్రెస్లను అందించినట్లు చెప్పారు. అలాగే భూక్యా మోహన్ తన వంతు సాయంగా విద్యార్థులకు షూలను అందించగా వాటిని సర్పంచ్ చేతుల మీదుగా పం పిణీ చేశారు. ఉపసర్పంచ్ భూక్యా రమేశ్ విద్యార్థులకు గిఫ్టులను,స్వీట్లను గుగు లోత్ నరేశ్ విద్యార్థులకు అందించారు . ఇక్కడ ప్రధానోపాధ్యా యులు రోజా, ఉపసర్పంచ్ భూక్యా రమేశ్,బీఆర్ఎస్ నాయకులు దరావత్ కళ్యాణ్, గ్రామస్తులు,పాలకవర్గం ఉన్నారు.

# ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవు

**-పెగడపల్లి మండలంలో ఇసుక దంపులను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు**



**చురుకలు విలేఖరి పెగడపల్లి,జనవరి 26 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నరసింహుని పేట గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన రెండు ఇసుక డంపులను సోమవారం స్వాధీనం చేసుకుని,సీజ్ చేసినట్లు ఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు. నరసింహుని పేట గ్రామంలోని సామిల్ దగ్గరలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపును, క్రీడా ప్రాంగణం వెనకాల అక్రమంగా నిలువ ఉంచిన మరొక ఇసుక డంపును స్వాధీనం చేసుకుని,సీజ్ చేసినట్లు పెగడపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 26 :** 77వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా మండలంలోని ఆత్మకూరు హైస్కూల్ లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు మండల స్థాయి కబడ్డీ, వ్యాస రచన, ఇంగ్లీష్ స్పీచ్లలో మండల ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు అదే స్కూల్ లో చదివిన పూర్వ విద్యార్థి ఎంసీఆర్ హాస్టల్ చైర్మన్ మాసం రాజశేఖర్ విద్యార్థి విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యను ప్రోత్సహించ టానికి రానున్న రోజుల్లో ఈ ప్రోత్సాహకాల్ని కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, మల్లాపూర్,జనవరి 26 :** మండలంలోని అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామపంచాయతీ, ఆయా యువజన సంఘాల ఆధ్వర్యాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి జెండావందనం చేశారు. తహసీల్దార్, ఎంపిడివో, పోలీస్ స్టేషన్ తో పాటు మల్లాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఎగురేశారు. పలువురు విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్,ఏఓ లావణ్య,ఏఎంసి చైర్మన్ అంతడపుల పుష్పలత నర్సయ్య, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, ఐజెయు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుగ్గిల రాజశేఖర్, ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, మాజీ జడ్పిటీసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమిషకవి రాజేష్, మండల ప్రధానకార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సబావత్ మల్లేష్, సభ్యులు సింగిరెడ్డి అశోక్ రెడ్డి, బద్దం రాంచంధర్ రెడ్డి, వాసం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల సవరణ జీవోపై టీ యూ డబ్ల్యూ జె హర్షం

**-రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా**



**చురకలు విలేఖరి,సిరిసిల్ల, జనవరి, 26 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా లు మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టి యు డబ్ల్యూ జే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం అభినందనీయం అన్నారు. మండల స్థాయి లో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు. కార్డుల సంఖ్య భారీగా తగ్గనున్న నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి 239 జీవో ప్రకారం జారీ అయిన కార్డుల సంఖ్యనే వర్తింపచేయాలని కోరారు.

**కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు మరోసారి మొండిచెయ్యి**

గతంలో రాష్ట్రస్థాయిలో కేబుల్ ఛానల్ లకు 12 కార్డులు చొప్పున ఐ అండ్ పి ఆర్ ద్వారా జారీ చేశారని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఈ సవరణ జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. యూనియన్ గా మా అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఈ విషయమై సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను వెంటనే కలిసి మరోమారు చర్చిస్తామని, అప్పటికీ స్పందించకపోతే ఈ రెండు అంశాలపై భవిష్యత్ కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామన్నారు. లేనియెడల మరోసారి ఆందోళన బాటతప్పదని హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతాం

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి, 26 :** ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. తిరిగి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం అని పేరు పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి గ్రామంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్ తో కలిసి రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజేందర్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూలీలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదని మండిపడ్డారు. ప్రజల కష్టసుఖాల్లో తోడు నీడగా నిత్యం వెన్నంటే ఉంటానని ఏ ఆపద వచ్చినా సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధమని ప్రకటించారు. ఉపాధి పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం దారుణమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి మహాత్మా గాంధీ పేరు పెట్టాలని ఈ మేరకు గ్రామ గ్రామాన తీర్మానం చేసి అందించాలని పిసిసి సూచించిందని తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి తీర్మానం కాపీలను సేకరించినట్లు రాజేంద్రరావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదనీ, నాటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టానికి తూట్లు పొడుస్తున్నదని ఆరోపించారు. ఆ పథకాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించే వరకు కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తుందని తెలిపారు. ఉపాధి పథకాన్ని పూర్తి స్థాయిలో పునరుద్ధరించేలా చూస్తామని పేర్కొన్నారు. రాజేంద్రరావును పాలకవర్గం సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేగుర్తి సర్పంచ్ భాషవేణి సరోజన మల్లేష్, బోడకొండ అంజయ్య, మోతే ప్రశాంత్ రెడ్డి, తప్పట్ల, మీసాల శంకర్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**-పెగడపల్లి మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు**



**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 26 :** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో గ్రామ గ్రామాన మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గ్రామ గ్రామాన, వాడవాడలా 77వ గణతంత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పెగడపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ప్రేమ్ సాగర్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఆనంద్ కుమార్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ కిరణ్ కుమార్, మండల విద్యాధికారి కార్యాలయం వద్ద విద్యాధికారిణి సులోచన, వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ నరేష్, పశు వైద్య కేంద్రం వద్ద డాక్టర్ హేమలత, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం రవివర్మ,కేజీబీవీ పాఠశాల లో ఎస్ఓ మీనాక్షి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏఎంసి చైర్మన్, పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద ఏఈ మధు, పెగడపల్లి, నంచర్ల, నందగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల వద్ద సీఈఓలు గోపాల్ రెడ్డి, మధుకర్, రవీందర్ రెడ్డి జాతీయ పదాలను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి,బిజెపి పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మండలంలోని 23 గ్రామాలలో గల గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ పథకాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద, బ్యాంకుల వద్ద, గ్రంథాలయం వద్ద, కుల సంఘాల భవనాల వద్ద, నాలుగు చక్రాల, మూడు చక్రాల అసోసియేషన్ల వద్ద, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగులు, తహసిల్దార్ కార్యాలయ ఉద్యోగులు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌కు చెందిన

# ముగ్గురు అధికారులకు అవార్డులు



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 26 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన ముగ్గురు అధికారులు రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ అధికారులుగా ఎంపికై జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. పట్టణానికి చెందిన వడ్డి సోలమన్ రాజు కరీంనగర్ జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. డా.బిచొక్కయ్య కరీం నగర్లో ప్రభుత్వ వైద్యునిగా పనిచేస్తు న్నారు. వీరిద్దరూ హుజురాబాద్ పూర్వ విద్యార్థులే. కరీంనగర్లో సోమవారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అధికా రులుగా అవార్డులు,ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే హుజురాబాద్ పట్టణానికి చెందిన పూర్వవిద్యార్థి పోతిరెడ్డి రవీందర్ జనగాం జిల్లా లింగాల ఘనపురం తహసీల్దారుగా పనిచేస్తున్నారు. జనగాం జిల్లా కేంద్రంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దారుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. కాగా ఈ ముగ్గురు అధికారులను స్థానికులు అభినందిస్తున్నారు.

# భారత రాజ్యాంగం ఎంతో గొప్పది



**-రాజ్యాంగం స్వేచ్ఛ సమానత్వం కల్పించింది ప్రతి ఒక్కరు హక్కులతో పాటు బాధ్యతలు కలిగి ఉండాలి**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 26 :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్ల ప్రతి పౌరుడికి సమానత్వం స్వేచ్ఛ న్యాయం అందించిందని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుఎల్లాల రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తహసిల్ చౌరస్తాలో గల జగిత్యాల ప్రెస్ క్లబ్ ( టి యు డబ్ల్యు జే ఐజేయు) లో జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన రాజ్యాంగ విలువలు పాటిస్తూ దేశాన్ని ముందుకు నడిపించాలని అన్నారు. మనకు రాజ్యాంగం హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా నేర్పిస్తుంది అన్నారు1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని ఆ రోజు నుంచి ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. రాజ్యాంగ హక్కులతోనే బాధ్యతలు నిర్వహించడంతో దేశంలో అభివృద్ధితోపాటు, స్వేచ్ఛతో జీవిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, , అనుబంధ సంఘ సభ్యులు టీవీ సూర్యం, ఆదిల్ , సీనియర్ పాత్రికేయులు ముక్క వేణుగోపాల్, పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ రావు, సంయుక్త కార్యదర్శి గాజుల మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కదర్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్ , సామ మహేష్, వాసం రఘు కుమార్, మహమ్మద్ సాబీర్ అలీ, కటుకూరు సంతోష్ కుమార్, దిండిగాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, ఉపాధ్యక్షులు హైదర్ అలీ, సంయుక్త కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్ చింత నరేష్,, కార్యవర్గ సభ్యులు తాండ్ర శంకర్ గౌడ్ మనోజ్ నరేష్ శ్రీకాంత్ జర్నలిస్టులు ప్రదీప్, జిల్లా సత్యం, లక్ష్మారెడ్డి, హనుమంతు పటేల్ ప్రవీణ్ ఫజల్ సిరిసిల్ల రాజేందర్ శర్మ, మోసిక్, ఈక్రముద్దీన్, రమేష్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.